



# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం । 14 । మే । 2025 । పేజీలు: 6

## త్రాగునీరు వృధా కాకుండా మరమ్మత్తులు

బిబిపేట్ మండల కేంద్రంలో త్రాగునీరు వృధా గా పోతున్న నీటి ట్యాంకు వద్ద మరమ్మతులు చేపట్టి నీరు వృధా పోకుండా చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ కారోబార్ సిద్ధ రాములు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



### కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని ఆదేశం

### ఉప్లూర్, తిమ్మాపూర్, ధోబీఘాట్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ఆర్మూర్, మే 13 ఆర్ సి (ప్రజాజ్యోతి)** కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆర్మూర్ మండల కేంద్రంలోని ధోబీఘాట్, కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ధోబీఘాట్ వద్ద గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్ లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని ..మిగతా 2లో

## రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

3






## ఇంటర్మీడియట్ అడ్మిషన్లు, ఫలితాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేఖ్ సలాం మరియు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పబ్లిక్ పరీక్షలో ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాసయ్యే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని, ప్రత్యేకతను నిర్వహించారని తెలిపారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఇంటర్లో ప్రభుత్వ కళాశాలల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు జరగాలని తెలిపారు. విద్యార్థుల కోసం ..మిగతా 2లో



# త్వరలో రాష్ట్ర మున్నూరు కాపు ఎన్నికలు

### పిలుపునిచ్చిన కొండా దేవయ్య పటేల్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సబ్ కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో ఆకుల శ్రీనివాసరావు పటేల్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య హాజరై మే 4 తేదీన రాష్ట్ర కార్యవర్గము కాలము పూర్తయి రద్దయిందని త్వరలోనే రాష్ట్రానికి ఎన్నికలు జరపవలసి ఉంటుంది అందుకుగాను ప్రతి గ్రామ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల అధ్యక్షతన ప్రధాన కార్యదర్శితో జిల్లా అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసి జాబితాను సిద్ధం చేసుకోవాలని గ్రామ అధ్యక్షులు నేరుగా రాష్ట్ర ఎన్నికల్లో పాలుపంచుకోవటం వలన ప్రతి గ్రామంలోని మున్నూరు కాపు సంఘ వాయిస్ వెళ్తుందని అందుకుగాను అందరూ సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా అమెరికా పర్యటనకు వెళ్లదలచిన వారికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టి గాడి అంజయ్య మండల కోఆర్డినేటర్ వెంకటరాజు రమేష్,యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, బిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీధర్ పటేల్, కోశాధికారి ఆంజనేయులు ఉపాధ్యక్షులు సంకరి రాజలింగం పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డకు ఆసరా

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 13** బిబిపేట్ మండలంలోని జనగామ గ్రామంలో తల్లిదండ్రులు లేని ముగ్గురు తోబుట్టువులకు పెళ్లిళ్లు పేరంటాలు చేసి పెళ్లి చేసుకోబోతున్న పెళ్లికూతురు బోనగిరి జ్యోతి యువతికి కామారెడ్డి మాజీ శాసనసభ్మాజీ కంప గోవర్ధన్ 20 వేల రూపాయల సహాయం చేయగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ 5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోబోరి బాపురెడ్డి పార్టీ గ్రామ అధ్యక్షుడు పాత పండరి విద్యార్థి నాయకులు రేగుల సంతోష్ సీనియర్ నాయకులు పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ అడ్మిషన్లు, ఫలితాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...

బస్సు సౌకర్యం వారి సమయానికి అనుగుణంగా మార్చాలని కోరారు. సుమారు 15 జూనియర్ కళాశాలకు హాస్టల్ ఉండే విధంగా చూడాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు ఆదేశించారు. ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. తదనంతరం కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి మాట్లాడుతూ... ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రతి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, అడ్మిషన్ల కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అధ్యాపకులు ప్రతి గ్రామానికి తిరుగుతూ విద్యార్థులకు అడ్మిషన్లు పొందే విధంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు హాస్టల్ వసతి, బస్సు సౌకర్యం కోసం కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రజిత, ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవకాశం వస్తే రాజకీయాల్లోకి వస్తా సేవ చేస్తా

**ఈరవత్రి రాజశేఖర్,**
**విద్యావంతుడు ప్రజాప్రతినిధయితే మేలు**
**జర్నలిస్టులకు రూ.20 లక్షల ప్రమాద బీమా..**
**జర్నలిస్టులను రాజకీయంగా వాడుకొని వదిలేస్తారు..**
**రాత్రింబవళ్లు వార్త సేకరణ కోసం శ్రమిస్తారు..**
**ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్..**




**ఆర్మూర్, మే 13 ఆర్ సి (ప్రజాజ్యోతి)** విద్యావంతుడు ప్రజా ప్రతినిధి అయితే ప్రజలకు మేలు జరుగుతుందని, అదేవిధంగా జర్నలిస్టులు సమాజంలో నున్న చెడును వెలికి తీసి మంచిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్, అధ్యక్షతన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ ,అభినందన సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా జర్నలిస్టులు సేవా దృక్పథంతో చెడును వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. స్థాయిని మించి జర్నలిస్టులు రాత్రింబవళ్లు పనిచేస్తారన్నారు జర్నలిస్టులను రాజకీయ నాయకులు తమ అవసరాలకు వాడుకొని ఆ తర్వాత పట్టించుకోరనీ విమర్శించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను జర్నలిస్టులు వెలికి తీయాలన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం గొప్ప విషయం అన్నారు. అందరి కష్ట సుఖాలు రాసే జర్నలిస్టుల సమస్యలను ఎవరు ఏనాడూ పట్టించుకోరన్నారు. దేశ అంతర్గత విషయాలలో జరుగుతున్న అక్రమాలను వెలికితీస్తున్న కలం వీరులు నేటి సమాజానికి ఎంతో అవసరం అన్నారు. ఈ ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్య రంగాలలో తన తండ్రి ఈరవత్రి రాందాస్ పేరుపై సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు తాను కిందిస్థాయి నుంచి కష్టపడి వచ్చినందున ప్రతి ఒక్కరి బాధ తెలుస్తుందని వివరించారు. ఒక విద్యావంతుడు ప్రజా ప్రతినిధి అయితే పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. డబ్బు అనేది శాశ్వతం కాదని, ప్రేమాభిమానాలే శాశ్వతం అన్నారు. పాకిస్తాన్ పై దాడి చేసిన వివిధ దళాల సైనికులకు వందనం అన్నారు. ఇందులో ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్, కొండి రామచందర్, బాల్కొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకటేష్, దోమల శ్రీనివాస్, నిట్ శేఖర్, నూకల శేఖర్, క్రాంతి, చెన్న చందు హాజరయ్యారు.

### జర్నలిస్టులకు ప్రమాద భీమా చేయించడం అభినందనీయం..

ఆర్మూర్ లోని నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని సభ్యులందరికీ రూ 20 లక్షల చొప్పున ప్రమాద బీమా చేయించిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అభినందనీయమని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ అన్నారు. వార్త సేకరణ కోసం రాత్రింబవళ్లు తిరిగే జర్నలిస్టుల శ్రేయస్సును కోరి పెద్ద మనసుతో ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ను చేయించారన్నారు. అంతకుముందు చైర్మన్ పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. జర్నలిస్టుల ప్రమాద బీమా చెక్కులను క్లబ్ అధ్యక్షుడు నరేందర్ కు రాజశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు పార్దేం సంజీవ్, ఉపాధ్యక్షుడు ముద్రకోలా వినోద్, కోశాధికారి గోజూరు మహిపాల్, సంయుక్త కార్యదర్శి దినేష్, సాంస్కృతిక కార్యదర్శి సూరిబాబు, సభ్యులు సార్ పుతే శ్రీనివాస్, విన్సెంట్, ఖోడే మనోహర్, గోలి పురుషోత్తం,చరణ్ గౌడ్, షికారి శ్రీనివాస్,సామ సురేష్, బారడ్ గణేష్, గట్ల వినోద్, గట్టడి అరుణ్, పోహర్ కిరణ్ చిరంజీవి, నితేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

మొదటి పేజీ తరువాయి...

నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. సూపర్ అమాన్ రకం ధాన్యం దిగుమతి చేసుకునేందుకు పలువురు మిల్లర్లు విముఖత ప్రదర్శిస్తున్నారని కేంద్రాల నిర్వాహకులు తెలుపగా, మిల్లర్లతో సమావేశమై ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని, ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు. ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట విక్రయం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్



వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# రథోత్సవంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 13** మద్నూర్ మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు.శ్రీ లక్ష్మి నారాయణ స్వామి రథోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ లక్ష్మి నారాయణ స్వామి చల్లని దీవెనలు జుక్కల్ నియోజకవర్గంపై ఉండాలని, ప్రజలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తన సొంత డబ్బులతో ఒక్క రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న కుస్తీ పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు.పోటీల్లో పాల్గొనే మల యోధులకు అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల మధ్య కూర్చొని పోటీలను ఆసక్తిగా తిలకించడమే గాక తన మొబైల్ లో పోటీల దృశ్యాలను చిత్రీకరించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి, ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు వ్యవసాయ మోటార్ల దొంగలు ఇద్దరు అరెస్ట్

## రిమాండ్ కు తరలించిన పోలీసులు



**నాగిరెడ్డిపేట్,మే13(ప్రజాజ్యోతి):** వ్యవసాయ మోటార్ల దొంగతనం చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ రవీందర్ నాయక్ తెలిపారు.మంగళవారం నాగిరెడ్డిపేట్ పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ గత రెండు,మూడు నెలలుగా మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాల కేసును చేదించి నాగిరెడ్డిపేట్ పోలీసులు పురోగతి సాధించినట్లు అయన తెలిపారు.మాల్తుమ్మెద గ్రామానికి చెందిన పోతరాజుల రాములు అలియాస్ తుకారం,ఈటెల శ్రీనివాస్ లు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై బోరుమోటారులను దొంగతనం చేసేవారని వీరిద్దరిపై ఆరు కేసులు నమోదు చేసి విచారణ జరుపగా 18 బోరుమోటారులను దొంగిలించినట్లు గుర్తించామని, ప్రస్తుతం వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 6 మోటార్లను రికవరీ చేశామని,మిగతా బోరు మోటార్ల గురించి విచారించగా గుర్తుకు రావడం లేదని నిందితులు తెలిపారు. కొన్ని మోటారులను గ్రామానికి చెందిన బోయిని సత్యంకు విక్రయించినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం ఈ ఆరు మోటారుల విలువ మొత్తం 70,000/- రూపాయలు ఉంటుందని తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట ఎస్ఐ మల్లారెడ్డి, ఏఎస్ఐ ఉమేష్ కుమార్,పోలీస్ సిబ్బంది ఉన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నాగిరెడ్డిపేట్,మే13(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డీపేట్ మండలంలో నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజురైనా చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గ్రామ అధ్యక్షులు సాయాగౌడ్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా గ్రామంలోని లబ్ధిదారులు నట్ట మాణెమ్మకి రూ.60వేలు,సిరికొండ యశోదకి రూ.17వేలు500 చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు.గ్రామ అధ్యక్షుడు సాయాగౌడ్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, నాయకులు వెంకట్,హన్మాండ్లు,యాదగిరి, షకీల్, రమేష్, సాయిలు,శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భూలక్ష్మి మాత పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవము

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 13** బిబిపేట్ మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మి మాత పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రెండో రోజు మంగళవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు గణపతి పూజ స్థాపిత దేవత పూజ జలాధివాసాంగ హోమం మహన్నా పన్నము సర్వదేవత మూలమంత్ర హోమం జరిపించారు. సాయంత్రం 4.00 గంటలకు వాస్తు ప్రసన్న కరణము, ధాన్యము, ఫల, పుష్ప, ధూప, గంధ, అన్నశయ్యాది వాసము జరిపించారు. మరియు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. సాయంత్రం 6:30 నిమిషాలకు భూలక్ష్మి మాతకు డప్పు మేళాలతో బోనాలు ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి బోనాలు సమర్పించారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 13:** కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు ఉచితంగా వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పి.రాజనర్సింహారెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి , షార్ ప్రాజెక్ట్ వారి ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ నార్త్, రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ వారి సంయుక్త సౌజన్యంతో 50 వేల రూపాయల విలువ కలిగిన 5 వీల్ చైర్స్ ను దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రోటరీ క్లబ్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ విద్యా, వైద్య, ఆర్థిక, సమాజహిత అనేక కార్యక్రమాలు చేపడు ముందుకు వెళ్తుందని ఇందులో భాగంగా దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి కే. శ్రీనివాసరెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, లబ్ధిదారులకు ఉచితంగా కామారెడ్డి క్లబ్ వీల్ చేర్స్ ఇవ్వడం చాల గొప్ప సేవ అని సమాజంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా ఇతరులకు సేవ భావతత్పరత కలిగి ఉండాలని, సాటి మనిషికి సహాయం చేయాలని ఇలాంటి సేవ కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి చేపట్టడం గొప్ప విషయమన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ స్థాయిలో అనేక కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయమని రోటరీ క్లబ్ తమ సేవలు మరింత విస్తృతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ట్రెజరర్ కృష్ణ హరి, రొటీరియన్స్ సుభాష్ చంద్ జైన్, ఎన్.కాశీనాథం, జి.ధనంజయ, డాక్టర్ బి.బాలరాజ్, బి.నాగభూషణం, వై.శంకర్ టి.సుధాకర్ రావు, పీ.వెంకటరమణ, నవీన్ లబ్ధిదారులు సమత, సాయిలు శెట్టిపల్లి సంగారెడ్డి, కొర్పోలు గ్రామ కాశీరాం, మనోజ్ మోతే గ్రామం, ఎండి, ఆసిఫ్ ధర్మరావుపేట దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**ఆర్మూర్ మే 13 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం రాజారెడ్డి,కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18ఏళ్లు వరుసగా సర్పంచ్ పదవిలో ఉండి ఒక్క అవినీతి చేయకుండా 400కుటుంబాలకు ఇండ్లు అందజేసిన ఘనత అని తొలి సారి సీడ్స్ కంపెనీ రైతులకు పరిచయం చేసి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందజేసిన వ్యక్తి అని అంకాపూర్ గ్రామాన్ని దేశంలో నెంబర్ వన్ గ్రామంగా తీర్చిన ఘనత రాజారెడ్డి, కి చెందుతుంది అని ఈ కార్యక్రమంలో అంకాపూర్ లో మాజీ సర్పంచ్ గడ్డం రాజారెడ్డి విగ్రహ ఆవిష్కరణా కార్యక్రమంలోరాజారెడ్డి కుమారుడు రమేశ్ రెడ్డి,,గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను మూసి వేయించాలి



**నాగిరెడ్డిపేట్,మే13 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలం లోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో మద్యం బెల్టు దుకాణాలతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని,తక్షణం వాటిని మూసివేయా లని గ్రామంలోని యువకులు మంగళవారం పంచాయితీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి కార్తీక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోముగ్గురు మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నారని,వీటిని నిర్వహిస్తుండటంతో కొంద రు మద్యం మత్తులో వీధుల్లో తిరుగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని,స్థానిక యువత తెల్లవారుజాము నుంచే బెల్టు షాపుల్లో లభించే మద్యం తాగి ఆర్థికంగా,ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని వెంటనే మూసివేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



# విక్రమ్‌రావు మృతి జర్నలిజానికి తీరని లోటు - టిడబ్ల్యూజేఎఫ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12.** టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు మృతి జర్నలిజానికి తీరని లోటు అని టీడబ్ల్యూజెఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ అధ్యక్షులు విక్రమ రావు సోమవార%శీ% హఠాత్ మరణం చెందారు. ఈ సందర్భంగా మంగళవార%శీ% నాడు జిల్లా కేంద్రంలోని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ విక్రమ్ రావు 40 సంవత్సరాలు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగి ఎన్నో అవార్డులు పొందారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా ఆరుసార్లు విధులు నిర్వహించి జర్నలిజంలో జర్నలిస్టుల సమస్యలపై జాతీయస్థాయిలో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. విక్రమ్ రావు లాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, జర్నలిజానికి తీరని లోటు అని అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణమాచారి మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం విషాదకర సంఘటనతో జర్నలిస్టు సమాజం తీరని లోటును ఎదుర్కొందని అన్నారు. విక్రమ్ రావు 82 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజం రంగంలో దేశవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందారని తెలిపారు. ఢిల్లీ, లక్నో వంటి నగరాల్లో పలు ప్రఖ్యాత పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్‌గా సేవలందించారు. సుదీర్ఘకాలంగా లక్నోలో నివసిస్తున్నారని చెప్పారు. జర్నలిస్టుల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలకు పైగా ఆయన పోరాడారని తెలిపారు. 1984 నుండి ఐఎఫ్‌డబ్ల్యూజే కు ఆరు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికై, వృత్తి ధర్మం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన దాదాపు 200కు పైగా పుస్తకాలు రచించారు అని గర్వంగా చెప్పారు. దేశంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కామారెడ్డి జిల్లా తరపున ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని కామారెడ్డి జిల్లా యూనిట్ ప్రకటించింది. విక్రమ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కరుణాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు జమాల్పూర్ లక్ష్మణ్, రాకేష్, పిట్ల రాజు, చిన్న హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి బతుకమ్మ కుంటలో నివాసం ఉండే సయ్యద్ గౌస్, ( 56 ) అనే వ్యక్తి జీవితం పై విరక్తితో ఇంట్లో ఉరి వసుకొని మృతి చెందినట్లు కామారెడ్డి పట్టణ పోలీసులు ఒక ప్రకటన తెలిపారు. సయ్యద్ గౌస్ కూలి పని చేయు వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం పెద్ద కొడపగల్ గ్రామము నుండి వచ్చి, కామారెడ్డిలో కూలి పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉంటున్నారు. గత కొన్ని రోజుల నుండి ఇతడు ఏ పని చేయకుండా మద్యానికి బానిసై, ఇంటి వద్దనే ఉంటున్నాడు. తేదీ 12-5-2025 నాడు రాత్రి సమయంలో ఇంట్లో ఎవరు లేనప్పుడు బెడ్ రూమ్ లో గల సజ్జకు ఉన్న ఇనుప కొక్కెం కి లుంగీతో ఉరివేసుకొని చనిపోయినాడు అని, అతని భార్య అయిన రహీమా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం మృతుని శవాన్ని బంధువులకు అప్పగించడం జరిగిందనీ పోలీసుల ప్రకటనలో తెలిపారు.

# కాలభైరవ స్వామికి 108 రకాల కూరగాయలతో అభిషేకం

## ప్రత్యేకంగా స్వామివారికి కూరగాయలతో అభిషేకం

**రామారెడ్డి,మే 13 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోనీ ఇసనపల్లి,రామారెడ్డి ఉభయ గ్రామాలలో కొలువైన దక్షిణ కాశీగా పిలువబడే అత్యంత పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొలిచిన వారికి కొంగు బంగారం అలాంటి స్వామివారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు నిర్వహించి ప్రత్యేకంగా స్వామివారికి 108 రకాల కూరగాయలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ గంజి సతీష్ గుప్తా,ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆలయ ఈవో బుర్ల ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది. నాగరాజు,భారత్ ,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.










# గంగమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్, మే13(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో గంగమ్మ తల్లి మొదటి వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని డీజే పాటు,డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా పోచారం చెరువు వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ బోనాల పండుగకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి,పోచారం గ్రామ అధ్యక్షులు కిరణ్ కుమార్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి

**రాజంపేట, మే 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం వైభవోపేతంగా ముగిశాయి. ఉత్సవాల చివరి రోజైన మంగళవారం చక్రతీర్థోత్సవం, పూర్ణాహుతి, బలిహరణ, మహాకుంభ ప్రోక్షణ, పుష్పయాగం, ధ్వజావరోహణం, రుత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం చక్రేశ్వర స్వామిని మేళతాళాల నడుమ రథంలో ఊరేగించారు. పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు సంపూర్ణంగా పరిసమాప్తమయ్యాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తిమయ వాతావరణంతో కళకళలాడాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. లివెడ్డింగ్ కార్తి కోసం ఆహ్వానంలి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, రాజంపేట మండల కేంద్రంలో జరిగిన బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. చివరి రోజు చక్రతీర్థోత్సవం, పూర్ణాహుతి, పుష్పయాగం, ధ్వజావరోహణం, రథోత్సవం, పవళింపు సేవలతో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రాజీవ్ యువవికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్

**నాగిరెడ్డిపేట్,మే13(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి కాలేదని,ఈ దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిన వెంటనే బ్యాంకుకు పంపించి లబ్ధిదారులు ఎంపికను పూర్తిచేస్తామని తెలిపారు. జిల్లాలో నాలుగు మండలాల్లో ఈ ప్రక్రియ పూర్తి కాలేదని నాగిరెడ్డిపేట మండలం వెనుకంజలో ఉందని,నిర్దేశిత గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని,ఇందుకోసం స్థానిక ఐకెపి సిబ్బందిని వినియోగించుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ చారికి సూచించారు. అనంతరం ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతూ మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాలను మొదటిసారి ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని,ధాన్యం తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను ప్రారంభించి సకాలంలో రైతులకు డబ్బులు వచ్చేలా చూడాలని, ఐకెపి కొనుగోలు కేంద్రాల రైతుల వద్ద నుంచి ప్రశంసలు పొందాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలా పరిషత్ సిబ్బంది,ఐకేపీ సీసీలు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీలో పలువురు కాంగ్రెస్ నాయకుల చేరిక

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** తెలుగుదేశం పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి తెలుగుదేశం పార్టీలకు పలువురు ముఖ్య నాయకుల చేరిక ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలంలో గాంధీనగర్ భీమ్ రావు కి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. తదుపరి తెలుగుదేశం మండల పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కార్యకర్తలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ నుండి తెలుగుదేశం లో చేరినటువంటి భీమ్ రావు కి లింగంపేట్ మండల పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఉపఅధ్యక్షునిగా మెంగారం విశ్వేశ్వర్ శర్మ ను పార్టీ గా వడ్ల కృష్ణ పార్టీ సలహాదారునిగా రామలింగంగౌడ్ కొమ్ముల లక్ష్మినారాయణ ను ఎన్నుకోవడం జరిగింది పార్లమెంట్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ స్థాయి లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు త్వరలోనే ఇంచార్జ్ లను నియమించి పార్టీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు దేమే కమ్మరి రాజు జిల్లా



నాయకులు రామలింగ గౌడ్ విశ్వేశ్వర్ శర్మ పంతులు కొత్త యాదగిరి కాశీరాం అజయ్ కుమార్ బోయిన గోపాల్ గుర్రపు కాశీరాం కొరివి పెద్ద రాజులు సాయిబాబా కమ్మరి కృష్ణ పోతాయిపల్లిపార్ట్ సెక్రెటరీ అర్జన్ శెక్కర్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడలో భారీ వర్షనీకి జలమయమైన రోడ్లు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 13.** మంగళవారం బాన్సువాడ లో భారీ వర్షం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం మరియు వర్షానికి వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది రోడ్డుపైన మోకాలు ఎత్తున డ్రైనేజీ నీరు పొంగడంతో వాహరదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది ఆర్య సమాజ్ నుండి పాత గవర్నమెంట్ ఆసుపత్రి వరకు వర్షపు నీటితో పాటు డ్రైనేజ్ నీళ్లు కలుషితమై రోడ్డుపై నిండింది దీనితో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది పడ్డారు మున్సిపాలిటీ బాడీ లేనందున ఎక్కడి మురికి కాలు అక్కడే ఉండడంతో వర్షపు నీరు పొంగడంతో వాహరదారులకు ఇబ్బందులు పడ్డారు ఇప్పటికైనా సరే మున్సిపాలిటీ మురికి కాలువల పైన సాని టీజర్ పైన దృష్టి సాధించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

### మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు

**రామారెడ్డి మే 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి ఆయా పార్టీల నాయకులు తో బుధవారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో బాధితుడి కాలు విరగగా కుడి చేయికి గాయమైంది. ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనడంతోఈ ప్రమాదం జరిగిందని వివరించారు. సంతోష్ రెడ్డిని పరామర్శించిన వారిలో ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి కామారెడ్డి సింగిల్ ఉండే వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ కామారెడ్డి రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సాగౌడ్ కాలభైరవ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ సతీష్ గుప్తా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాస్ నాయకులు సాయ గౌడ్ రమేష్ గౌడ్ రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** మాచారెడ్డి మండల కేంద్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లో జరుగుచున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైనా మంగళవారం ఉదయం సేవా కాలం మూలమంత్ర హవనం, మహా పూర్ణాహుతి, బలిహరణ, మహా కుంభ ప్రోక్షణ, చక్రతీర్థోత్సవం, మధ్యాహ్నం శ్రీ పుష్పయాగం, దేవతో ద్వాసనం, ద్వాదశరాధన, సప్తావరణం, ధ్వజావరోహణం, రుత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద వితరణ అనంతరం మేళతాళాలతో స్వామివారిని ఊరేగింపుగా గ్రామ దేవాలయమునకు రథంలో తీసుకువెళ్లడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు, వేద పండితులు, ఆలయ అర్చకులు, ఆలయ డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ సెంటర్లను పరిశీలించిన ఎస్పీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకే పాలిసెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల సైతం నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.కామారెడ్డి జిల్లాలో 2,766 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్ల కో%-%ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (పాలిసెట్-2025) సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

### 46 వ సారి రక్తదానం చేసిన సంతోష్ రెడ్డి.

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 13.** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రమౌళి కి హైదరాబాద్ లోని యశోద వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడం సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 46 వ సారి రక్తదానం చేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సంతోష్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలను తెలియజేశారు.దేశవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట రక్తం అవసరం ఉంటుందని రక్తదాతలు మానవత దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తం అందజేస్తే ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పనులపై చర్చ



**రాజంపేట, మే 13, (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కె. అపర్ణ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రఘురాం పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ ప్రక్రియకు సంబంధించి అధికారులు తగు సూచనలు జారీ చేశారు. అలాగే, రాజీవ్ యువ వికాసం బ్యాంకర్స్ మేనేజర్ సమావేశంలో పాల్గొని, సిబిల్ స్కోర్ తనిఖీ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, ఫారం ఫండ్స్, కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, ఇండివిజువల్ సోక్‌పిట్‌ల గురించి చర్చించారు.ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడం ద్వారా మండలంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు

## గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి

# ఆమోదం లేకుండానే అనుమతి జారి

**నిర్మాణ అనుమతిపై తిరిగి విచారణ..**

**పిర్యాదుతో నోటీస్ జారీ**

**ఇష్టా రాజ్యంగా గ్రామపంచాయతీ ఈవోల పని తీరు.**

**డిఎల్పిఓ శ్రీనివాస్ రికార్డుల పరిశీలన**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లో గత కొన్ని సంవత్సరాలుగా గృహ నిర్మాణ అనుమతి పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణ అనుమతిని ఈమధ్య పంచాయతీ సెక్రటరీ అనుమతిని మంజూరు చేయగా దానిపై ప్రత్యర్థి తీగల తిరుమల గౌడ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై మంగళవారం డిఎల్పిఓ శ్రీనివాస్ రెడ్డి, దోమకొండ గ్రామపంచాయతీని సందర్శించి నిర్మాణ అనుమతిపై పంచాయితీ కార్యదర్శి యాదగిరిని వివరాలను అడిగి తెలుసుకుని ధ్రువపత్రాలను పరిశీలించారు. ఆన్లైన్లో సమర్పించిన దస్తావేజుల ప్రకారం అనుమతి పొందిన రవీందర్ రెడ్డి నూతన దస్తావేజులు సమర్పించకపోవడంపై నోటీసులు జారీ చేయమని పంచాయతీ సెక్రటరీని డి ఎల్ పి ఓ ఆదేశించారు. గృహ నిర్మాణానికి సమర్పించిన దస్తావేజులు సరిగ్గా లేకపోవడంపై నూతన దస్తావేజులు సమర్పించకపోవడంపై నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలో సర్పంచులు పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటికిని అధికారుల మధ్య సమతుల్యం దెబ్బతినడంతో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రమేయం లేకుండానే పంచాయితీ ఈవో అనుమతి ఇవ్వడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రత్యేక అధికారి ఆమోదం తీసుకున్న తర్వాత అనుమతులు మంజూరు చేయాల్సి ఉండగా, పాలకవర్గం లేనప్పటికిని ప్రత్యేక అధికారి పంచాయితీ ఈవోల మధ్య సమన్వయ లోపంతో ఇలాంటి జరగడము ఇబ్బందికరమని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అనుమతించకుండా నిలిపివేసిన అనుమతి ఈమధ్య నూతనంగా పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించగానే గృహ నిర్మాణానికి అనుమతించడంపై నూతన పంచాయతీ కార్యదర్శి పై పలు అనుమానాలు వ్యక్త నవ్వుతున్నాయి. దోమకొండ మండలంలోని గ్రామపంచాయతీలలో ఇష్టా రాజ్యంగా అసెస్మెంట్ నెంబర్లు నిర్వహణపై పలు పత్రికల్లో వార్తలు వస్తుండడం గ్రామపంచాయతీ ఈవోల పనితీరుకు నిదర్శనంగా మారింది.ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ అనుమతి పై గతంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న దస్తావేజులపై పరిశీలన చేయలేకపోవడం విచారకరమని బాధితుడు తీగల తిరుమల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు ధ్రువపత్రాలను సరిగ్గా పరిశీలించి అనుమతిస్తే తగాదాలకు తావుండదని పలువురు భావిస్తున్నారు. అధికారుల అవగాహన లోపము ప్రజలకు శాపంగా మారకూడదని పలువురు అనుకుంటున్నారు. పంచాయతీ అధికారి, ప్రత్యేక అధికరిల గృహ నిర్మాణానికి పంచాయతీ సెక్రటరీలకు అవగాహనలేక పోవడం, జరుగుతున్నా లోపంపై త్వరలో ఉన్నతాధికారులు స్పందించి అవగాహన కల్పించి గృహ నిర్మాణదారులకు సౌకర్యం కలిగించే విధంగా చర్యలు చేపడతారని ఆశిద్దాం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయితీ ఈవో యాదగిరి, బాధితుడు తీగల తిరుమల గౌడ్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ

# వారి సమస్యలను పరిష్కరించాలి

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి మే 13 కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు అన్నారు.బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించినప్పటికీ..మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేయకుండా,ఆర్థిక క్రమశిక్షణతో ఒక్కో సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందని తెలిపారు.అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గంలో కూడా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరిగేవిధంగా చూడాలని అర్హులను గుర్తించి ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం పథకం' తీసుకొచ్చిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గం సీఎంఆర్ఎఫ్ లో కొత్త రికార్డు సృష్టించిందని తెలిపారు.అనారోగ్య సమస్యలతో లేదా ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం కోసం సుమారు 5 కోట్ల 33 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని తెలిపారు. సుమారు 300 పై చిలుకు మందికి ఎల్వోసీలు మంజూరు చేశామని తెలిపారు.మనం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు.తెలంగాణలో జుక్కల్ నియోజకవర్గాన్ని నెం.1 గా తీర్చి దిద్దుతానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



ఆర్మూర్ మే 13(ప్రజాజ్యోతి) నవయాన బుద్దిస్ట్ సొసైటీ, బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ, బుద్ధ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా మేట్పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు మాన్యవార్ వామన్ మేశ్రం, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ మాన్యశ్రీ గద్దర్ కూతురు వెన్నెల, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇత్వర్పేట్ లింగన్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి కొంతం మురళీధర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆర్మూర్ మండల అధ్యక్షుడు పింజ సుదర్శన్, కార్యదర్శి కొంతం పూర్ణచందర్ లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



రెంజల్, మే 13(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలోని లబ్ధిదారులకు మంగళవారం రోజున కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను తాహసిల్దార్ కార్యాలయంలో మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవడానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తో పాటు ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గడిచిన సంవత్సరంలోనే ఎన్నో కోట్ల రూపాయలు విడుదల చేసిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. దశల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్, తహసిల్దార్ శ్రవణ్ కుమార్,ఎంపీవో రఫీక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషన్ రెడ్డి,మండల నాయకులు జావీదొద్దీన్, సాయిబాబాగౌడ్, సురేందర్ గౌడ్,సాయిరెడ్డి, నితిన్,రాజు,రాములు, బాబు, రవి,కార్తీక్, కిరణ్,సురేష్, సొసైటీ చైర్మన్ మోహినొద్దీన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.